


https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
06 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 357
పేజీలు 10
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




# కాళేశ్వరం మరమ్మతులు త్వరగా చేపట్టండి

- బ్యారేజీల ఎగువ, దిగువ భాగాల్లో డయాఫ్రం వాల్‌లు నిర్మించాలి
- ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి జలాలు
- నీటిపారుదల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్, అక్టోబరు 5 : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నిర్ణీత వ్యవధిలోగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి నీటిపారుదలశాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం బ్యారేజీల పునాదుల కింద భారీగా ఇసుక మైనింగ్ జరిగిందని, నిర్మాణ సమయంలో డిజైన్‌కు విరుద్ధంగా సీకెంట్ పైల్స్‌ను వినియోగించారని, వీటి అమరిక సరిగ్గా లేనందువల్ల బ్యారేజీల పునాదులు దెబ్బతిన్నాయని అధికారులు సీఎంకు నివేదించారు. మూడు బ్యారేజీలను పునరుద్ధరించి, మళ్లీ వినియోగంలోకి తేవాలంటే విధిగా బ్యారేజీల ఎగువ (అప్‌స్ట్రీమ్), దిగువ (డౌన్ స్ట్రీమ్)లలో డయాఫ్రం వాల్ కట్టాల్సి ఉంటుందని తెలిపారు.

దాంతో పాటు బ్యారేజీల గేట్ల నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ ఉధృత్తిని తట్టుకోవడానికి వీలుగా నీళ్లు పడే ప్రదేశం (స్టిల్లింగ్ బేసిన్)ను కూడా విస్తరించాల్సి ఉంటుందని వివరించారు. 2019లో బ్యారేజీల నిర్మాణం పూర్తి కాగా... ఆ తర్వాత ఏటా వరదలకు గేట్లు ఎత్తినప్పుడు డౌన్‌స్ట్రీమ్‌లోని రక్షణ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయని, టెయిల్‌పాండ్ ఉంటే బ్యారేజీల గేట్ల నుంచి వరదలోని శక్తిని నిర్వీర్యం చేసే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అధికారుల వివరణ విన్న సీఎం.. బ్యారేజీల మరమ్మతుల డిజైన్‌లకు తుదిరూపు ఇచ్చి... కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)లోని ఓవర్ సైట్ కమిటీ మధింపు అనంతరం పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో డయాఫ్రం వాల్‌లు నిర్మించాలని, స్టిల్లింగ్ బేసిన్‌ను కూడా పెంచాలని సూచించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎ?ఫఆర్)పై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీలపై సీడబ్ల్యూసీ అధికారులతో సమావేశం అనంతరం.. వారు కోరిన కీలక వివరాలన్నీ సీడబ్ల్యూసీకి, మహారాష్ట్ర అధికారులకు పంపించినట్లు అధికారులు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ పథకం డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించినప్పుడే ఈ విషయాన్ని పొందుపరచడం జరిగిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి

మిగతా 2వ పేజిలో..

## హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి

హైదారాబాద్, అక్టోబర్ 05 తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్ కోషి నియమితులయ్యారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో.. ఆయన స్థానంలో జస్టిస్ సామ్ కోషి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. జస్టిస్ పి. సామ్

మిగతా 2వ పేజిలో..

## ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

- మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటాం
- రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ
- ఫారమ్-6 మార్పులపై సుప్రీం వ్యాఖ్యలు
- సీఈసీ జ్ఞానేశ్ నిర్ణయాలపై పిటిషన్లు..
- కేంద్రం, ఈసీకి సుప్రీం నోటీసులు జారీ
- వారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- 'సర్' కోసం అదనపు డిక్లరేషన్ చేర్చాం
- ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టం

2వ పేజిలో..

# పెళ్లి కోసం యువతి పోరాటం

- పెళ్లి చేయాలంటూ మున్సిపల్ ఛైర్మన్ ఇంటి ముందు యువతి బైఠాయింపు!
- మూడేళ్ల ప్రేమ.. పెళ్లి పేరుతో మోసం చేశాడని ఆరోపణలు
- మూడు సార్లు గర్భం.. అబార్షన్ చేయించారంటూ సంచలన ఆరోపణలు
- 'పెళ్లి జరిగే వరకు కదలను' అంటూ యువతి భీష్మ ప్రతిజ్ఞ
- మనుషుల మాటలు మారినా.. భీమా విశ్వాసం మారలేదు!
- ప్రేమకు దూరమైన ఆమెకు.. భీమా ఇచ్చిన ఆప్యాయత!
- యువతి ఒడిలో ఒదిగిన శునకం.. వర్ధన్నపేటలో ఆసక్తికర చర్చ





వర్ధన్నపేట, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):

వర్ధన్నపేట పట్టణంలో ఓ యువతి చేపట్టిన మౌనపోరాటం తీవ్ర చర్చకు దారితీసింది. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కుమారుడు పాలకుర్తి శ్రీకాంత్ తనను మూడేళ్లుగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఓ దళిత యువతి ఆరోపించింది. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ చైర్మన్ ఇంటి ముందు బైఠాయించి నిరసనకు దిగింది.

యువతి తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాంత్‌తో మూడేళ్లుగా ప్రేమ సంబంధం కొనసాగిందని, పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో తాను అతడితో సన్నిహితంగా మెలిగానని పేర్కొంది. ఈ క్రమంలో మూడు సార్లు గర్భం దాల్చగా, గర్భనిరోధక చర్యలు, అబార్షన్‌లకు తనను బలవంతం చేశారని ఆరోపించింది.

### 'ఇప్పుడు నన్ను దూరం చేస్తున్నాడు'

తనను పెళ్లి చేసుకోవాలని కోరుతున్న నేపథ్యంలో శ్రీకాంత్ తన మొబైల్ నంబర్, ఇన్‌స్టాగ్రామ్ ఐడీని బ్లాక్ చేసి దూరం చేస్తున్నాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇతరుల ఫోన్ల నుంచి సంప్రదించినప్పుడు కూడా తనను దుర్భాషలాడుతూ, 'నీకు దిక్కున్న చోట చెప్పుకో.. ఎవరు ఏమీ చేయలేరు' అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడాడని ఆరోపించింది. ఒక సందర్భంలో తనపై చేయి చేసుకున్నాడని కూడా వెల్లడించింది.

### ఎమ్మెల్యే జోక్యం.. అయినా పరిష్కారం కాలేదా?

ఈ విషయం శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ముందుగానే తెలిసినప్పటికీ తన పెళ్లి విషయంలో స్పందించలేదని యువతి పేర్కొంది. చివరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆశ్రయించినట్లు తెలిపింది. సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జోక్యం చేసుకుని శ్రీకాంత్, అతని తండ్రి పాలకుర్తి సారంగపాణిని పిలిపించి, యువతిని వారం రోజుల్లో పెళ్లి చేసుకోవాలని సూచించినట్లు తెలిపింది.

అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆదివారం పెద్దమనుషులను

మిగతా 2వ పేజిలో..



## ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

- సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్
- బాధితుడిగా వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- రేవంత్ రెడ్డి పిటిషన్‌పై వాడీవేడీగా విచారణ

హైదారాబాద్, అక్టోబర్ 05 : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను

మిగతా 2వ పేజిలో..

## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 05 అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ అత్యంత కీలకమైన శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్

మిగతా 2వ పేజిలో..

## శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం సీజ్

**రూ.1.20 కోట్ల విలువైనదిగా గుర్తింపు**

హైదారాబాద్, అక్టోబర్ 05 : శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికా రులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. పక్కా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు చెందిన నగల వ్యాపారిగా గుర్తించారు. అతని లగేజీని తనిఖీ చేయగా, అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. తొలుత కస్టమ్స్ అధికారులు సాధారణ తనిఖీల్లో ఈ బంగారాన్ని గుర్తించారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్ఐ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

ప్రెసిడెంట్ గై పార్మెలిన్ ప్రశంసించారు. గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 3 రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీ విచ్చేసిన ఆయన, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం ఒకవైపు రాజకీయంగా, భౌగోళికంగా విభజనకు గురవుతున్న తరుణంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకం అని మాట్లాడారు. ఏ అంతర్జాతీయ వేదిక అయినా భారత్ చర్చలు, సహకారానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని కూడా తాము అనుసరిస్తామని తెలిపారు. గ్లోబల్ టెక్నాలజీ చర్చల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలోనూ భారత్ అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శించిందని పార్మెలిన్ అన్నారు. ఈ క్రమంలోనే 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ వేదికగా భారత్ నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు కురిపించారు. దీనికి 88 దేశాలు, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఆమోదించాయని ఆయన గుర్తు చేశారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ విధానం ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సాంకేతిక ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరేలా భాగస్వామ్యం కల్పించడానికి, ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడానికి స్విట్జర్లాండ్ కృషి చేస్తుందన్నారు. 2027 జూన్‌లో జెనీవాలో స్విట్జర్లాండ్ నిర్వహించబోయే తదుపరి గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నట్లు పార్మెలిన్ పేర్కొన్నారు. ఇక్కడ ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' మార్గదర్శకాల ఆధారంగానే తాము కూడా ముందుకు సాగుతామని వెల్లడించారు. భారత్- స్విట్జర్లాండ్ ఆర్థిక సంబంధాల్లో ఇండియా- యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య జరిగిన (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కీలకంగా మారుతోంది. భారత్, స్విస్, నార్వే, ఐస్‌లాండ్, లిక్టెన్‌స్టెయిన్‌లతో కూడిన మధ్య కుదిరిన ఈ డీల్ 2025, అక్టోబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. ఈ డీల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, దీని అమలు తీరుపై తాము చాలా సంతోషంగా ఉన్నామని పార్మెలిన్ వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చాక స్విస్ కంపెనీల నుంచి ఆసక్తి బాగా పెరిగిందన్నారు. రానున్న సంవత్సరాల్లో భారత్- స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఒకవైపు స్విస్‌కు వినూత్న సాంకేతికతలు, పెట్టుబడి సామర్థ్యం, అంతర్జాతీయ కంపెనీలు ఉండగా, భారత్‌కు భారీ మార్కెట్, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉన్నాయని ఆయన వివరించారు. ఇలా రెండు వైపులా బలబలాలు ఇరు దేశాలకు మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశాల్ని కల్పిస్తున్నాయని స్విస్ ప్రెసిడెంట్ చెప్పుకొచ్చారు. రవాణా, లాజిస్టిక్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్విస్ కంపెనీలు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాయని వెల్లడించారు.మరోవైపు భారత్-స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. భారత్-స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిది. ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికత నేడు మన పునాదికి బలమైన స్తంభాలుగా ఉన్నాయి. నేటి శిఖరాగ్ర సమావేశంతో మన భాగస్వామ్యానికి కొత్త వేగాన్ని, కొత్త శిఖరాలను అందించబోతున్నాం. ఇది పెట్టుబడి, ఆవిష్కరణ, ఉద్యోగాలు, పరస్పర శ్రేయస్సు కోసం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక ప్రణాళిక. దీనితో రాబోయే 15 ఏళ్లలో భారతదేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సాధిస్తాం. స్విట్జర్లాండ్‌లో భారతదేశ ఎగుమతులకు మార్కెట్?ను పెంచడానికి, రెండు దేశాల మధ్య పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి మేము అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దీనివల్ల స్విట్జర్లాండ్‌కు భారతదేశ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతి పెరుగుతుంది. అదే సమయంలో బయోటెక్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి భారతదేశంలోని ముఖ్యమైన రంగాల్లోకి కొత్త స్విస్ పెట్టుబడులను ఆకర్షిస్తాం. ప్రజల మధ్య సంబంధాలే మన భాగస్వామ్యానికి అతిపెద్ద బలం. ఈ రోజు సంతకం చేసిన మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్, యంగ్ ప్రొఫెషనల్స్ అగ్రిమెంట్‌తో స్విట్జర్లాండ్‌లో భారతీయ విద్యార్థులు, పరిశోధకులకు అనేక కొత్త అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యం పట్ల భారత్?- స్విట్జర్లాండ్ ఒకే విధమైన నిబద్ధతను పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు తమ సహకారాన్ని కొనసాగిస్తాయని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అత్యంత కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయని వ్యాఖ్యానించారు. "భారత్, స్విట్జర్లాండ్ రెండూ ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం మేం కలిసి పనిచేస్తాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఇలా ఎక్కడైనా శాంతి కోసం చేసే ప్రతి అర్థవంతమైన ప్రయత్నానికి భారతదేశం నిరంతరం మద్దతు ఇచ్చింది.

# పెళ్లి కోసం యువతి పోరాటం

సైతం చైర్మన్ ఇంటికి పంపించి పెళ్లి చేయాలని కోరినట్లు సమాచారం. అయినా ఫలితం లేకపోవడంతో సోమవారం యువతి నేరుగా చైర్మన్ ఇంటి ముందు బైఠాయించి మౌనపోరాటానికి దిగింది.

### 'పెళ్లి జరిగే వరకు కదలను'

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన యువతి.. "మూడేళ్లుగా ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకుంటానని నమ్మించి నన్ను లోబర్చుకున్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోమని అడిగితే ఫోన్ నంబర్, ఇన్‌స్టాగ్రామ్ ఐడీ బ్లాక్ చేసి దూరం చేస్తున్నాడు. శ్రీకాంత్‌తో నా పెళ్లి జరగాలి. పెళ్లి జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదు" అంటూ స్పష్టం చేసింది.

అంతేకాకుండా తనకు న్యాయం జరగకపోతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె వ్యాఖ్యానించడం కలకలం రేపింది.

### యువతికి వివిధ వర్గాల సంఘీభావం

యువతి బైఠాయింపు విషయం తెలుసుకున్న దళిత సంఘాల ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెకు సంఘీభావం తెలిపారు. యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### ఘటనా స్థలానికి పోలీసులు.. యువతి డిమాండ్ ఇదే!

విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువతి, ఆమె కుటుంబ సభ్యులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. అయితే యువతి మాత్రం శ్రీకాంత్ తనను పెళ్లి చేసుకుంటానని స్పష్టమైన హామీ ఇస్తేనే అక్కడి నుంచి వెళ్తానని తేల్చిచెప్పింది.

ఈ ఘటనపై యువతి చేసిన ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆరోపణలపై పాలకుర్తి శ్రీకాంత్, ఆయన కుటుంబ సభ్యుల వివరణ తెలియాల్సి ఉంది. యువతి నుంచి ఫిర్యాదు అందితే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

మనుషుల మాటలు మారినా.. భీమా విశ్వాసం మారలేదు!

### "విశ్వాసానికి మారుపేరు భీమా.. అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఆ క్షణం!"

### యువతి ఒడిలో ఒదిగిన భీమా .. ఆ ఇంటితో ఆమెకున్న అనుబంధంపై చర్చ!

శునకం అంటే విశ్వాసానికి మారుపేరు.. అనుబంధానికి ప్రతీక. మనుషులు మాటలు మార్చినా, మూగజీవులు తమకు పరిచయమైన మనుషుల పట్ల చూపించే ఆప్యాయత ప్రత్యేకంగా ఉంటుంది. వర్ధన్నపేటలో ప్రస్తుతం చోటుచేసుకున్న ఓ ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది.





వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఇంటి ముందు తనకు న్యాయం చేయాలంటూ ఓ యువతి చేస్తున్న పోరాటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తనను ప్రేమించి మోసం చేశారంటూ ఆమె ఆరోపణలు చేస్తోంది. రాత్రి సమయంలో వంటా వార్పు చేస్తున్న నేపథ్యంలో ఆ ఇంటికి చెందిన జర్మన్ షెపర్డ్ 'భీమా' ప్రవర్తన ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

సాయంత్రం వేళ యువతి కుర్చీలో కూర్చున్న సమయంలో భీమా ఆమె వద్దకు వెళ్లి, ఎలాంటి బెరుకు లేకుండా ఆమె ఒడిలో ఒదిగిపోయింది. యువతి సైతం దానిని ప్రేమగా నిమురుతూ ఉండగా, శునకం కూడా ఎంతో ఆప్యాయంగా ఆమెతో మెలిగింది. సాధారణంగా అపరిచితులను చూసి అప్రమత్తంగా ఉండే శునకం.. ఆమెతో మాత్రం సన్నిహితంగా మెలగడం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.

దీంతో "భీమాకు ఆమె పరిచయమేనా? ఆ ఇంటితో ఆమెకు ఉన్న అనుబంధం ఎంత?" అనే చర్చ మొదలైంది.

అయినా.. మనుషుల మధ్య మాటలకతీతంగా ఓ మూగజీవి చూపించిన ఆప్యాయత మాత్రం అక్కడ ప్రత్యేకంగా కనిపించింది. ఆమెను ప్రేమించిన మనిషి దూరం పెట్టినా.. భీమా మాత్రం దగ్గర చేసుకుంది. అందుకే ఇప్పుడు వర్ధన్నపేటలో ఈ ఘటన ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

## ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు. ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారం 6లో మార్పులు వంటి పలు కీలక నిర్ణయాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్షంగా తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఎన్నికల సంఘం వంటి బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీ ప్రాతిపదికన జరగాలని, కానీ ఇక్కడ అలా జరగలేదని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈసీ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. "రాజ్యాంగబద్ధమైన సంస్థలు చట్టానికి లోబడి పనిచేయాలి. ఒకవేళ తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని తేలితే, వాటిని రద్దు చేస్తాం" అని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే, సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ విధులకు ఆటంకం కలిగించేలా లేదా ఆయనను సస్పెండ్ చేసేలా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి కోర్టు నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలను సీఈసీ ఒక్కరే కాకుండా, ముగ్గురు సభ్యుల కమిషన్ సంయుక్తంగా వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు తమ పిటిషన్‌లో కోరారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు నోటీసులతో ఈ వ్యవహారంపై కేంద్రం, ఈసీ ఎలాంటి వివరణ ఇస్తాయనేది ఆసక్తికరంగా మారింది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.

## ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

## కాళేశ్వరం మరమ్మతులు త్వరగా చేపట్టండి

పథకం పరిధిలో అవసరాలు తీర్చుతూనే డిండికినీటిని తరలించాలని ఆదేశించారు. డిండిలో కెనాల్, ఇతర కాంపోనెంట్లు కొలిక్కి వచ్చినప్పటికీ హెడ్ రెగ్యులేటరీ విషయంలో సందిగ్ధత ఉందని అధికారులు చెప్పగా.. ఏదుల నుంచే డిండికి నీటిని తరలించాలని సీఎం స్పష్టం చేశారు.

### హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి

న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో.. ఆయన స్థానంలో జస్టిస్ సామ్ కోషి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. జస్టిస్ పి. సామ్ కోషికి సుదీర్ఘ న్యాయ అనుభవం ఉంది. 1967 ఏప్రిల్ 30న జన్మించిన ఆయన.. 1987లో కామర్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, 1990లో న్యాయశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారు. 1991 మార్చి 9న న్యాయవాదిగా నమోదు చేసుకుని న్యాయవృత్తిలోకి ప్రవేశించారు. సివిల్, రాజ్యాంగ, సర్వీస్, కార్మిక చట్టాలకు సంబంధించిన కేసుల్లో వాదనలు వినిపించారు. తొలుత మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్‌పూర్‌లో 1991 నుంచి 2000 అక్టోబర్ వరకు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2000 నవంబర్ నుంచి ఛత్తీస్‌గఢ్ హైకోర్టు బిలాస్‌పూర్‌లో ప్రాక్టీస్ చేస్తూ దాదాపు 13 ఏళ్ల పాటు న్యాయవాదిగా కొనసాగారు. న్యాయవాదిగా ఉన్న సమయంలో ప్రభుత్వానికి కూడా న్యాయసేవలు అందించారు. 2002 నుంచి 2004 వరకు ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2005-06లో డిప్యూటీ అడ్వకేట్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. హిదాయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ, రాయ్‌పూర్ అకాడమిక్ కౌన్సిల్‌లో సభ్యుడిగా కూడా పనిచేశారు. న్యాయవాదిగా ఉన్న సమయంలో సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, కోల్ ఇండియా లిమిటెడ్, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం తదితర ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు న్యాయపరమైన వ్యవహారాల్లో ప్రాతినిధ్యం వహించారు. సుదీర్ఘ న్యాయవాద వృత్తి అనంతరం 2013 సెప్టెంబర్ 16న ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి నియమితులయ్యారు.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి ఎంపీడీవో




**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 5 తరంగాలు**

వలిగొండ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై, ప్రజల నుంచి సమస్యలు మరియు వినతులను స్వీకరించి,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మొత్తం 3 దరఖాస్తులు స్వీకరించబడినవి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## భూ సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



•కొత్త వెంకటేశం రైతు ఆవేదన

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 5 తరంగాలు**

వలిగొండ మండల పరిధి లోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొత్త వెంకటేశం తన భూ సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డికి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.సర్వే నెంబర్.115 బై ఆ3 లో నాకు ఉండబడిన భూమి సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ధ్యానం ద్వారా శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత

•సద్గురు రమణానంద మహర్షి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి,అక్టోబర్ 5, (తరంగాలు):** ధ్యానం ద్వారా శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని సద్గురు రమణానంద మహర్షి అన్నారు.భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ప్రాంతంలో వెలసిన శ్రీ రమనేశ్వరం పుణ్యక్షేత్రం ఉత్తర భారతదేశం నుండి 54 మంది పీఠాధిపతుల సమక్షంలో సిద్ధగురు శ్రీ రామానంద మహర్షి వారి కరకమలములచే సనాతన ధర్మ సహస్ర సూత్రాలుగ్రంధావిష్కరణ మహోత్సవంలో పీఠాధిపతులు మీడియా ద్వారా మాట్లాడుతూయోగాసనాలు,ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆలోచనల్లో స్పష్టత పెరుగుతాయని పేర్కొన్నారు.యోగం కేవలం వ్యాయామం మాత్రమే కాదని,శరీరం,మనస్సు, ఆత్మ మధ్య సమన్వయం కలిగించే సాధనమని తెలిపారు.ప్రేమ,దయ,క్షమ, సహనం,సత్యం,సేవ వంటి మానవీయ విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు.కుల,మత,ప్రాంత,భాష భేదాలను పక్కనపెట్టి అందరూ భారతీయులమనే భావనతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

యగంతో మనశ్శాంతి సంస్కృతితో మానవత్వం ఐక్యతతో బలమైన భారత్ అనే భావనతో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





•వసతి గృహాల నిర్వహణలో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

•జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 5 (తరంగాలు ):**

మహబూబాబాద్ జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి దరఖాస్తుకు పరిష్కార మార్గం చూపే విధంగా ప్రత్యేక అధికారులు సంబంధిత విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులు మైనారిటీ తదితర అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణలో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉదయం బ్రేక్ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం స్నాక్స్ తదితర అన్ని సౌకర్యాలు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని హెల్త్ శానిటేషన్ న్యూట్రీషియన్ ఎడ్యుకేషన్ లపై పిల్లల్లో ఆసక్తి అవగాహన వచ్చే విధంగా తరగతులు నిర్వహించాలని సూచించారు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు డైట్ మెనూకు సంబంధించి ఫోటోలు సంబంధిత వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలని సూచించారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిత్యవసర వస్తువులను సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టబద్రులు ప్రభుత్వ ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ముందుగా అధికారులు సిబ్బంది తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులు ముఖచిత్ర హాజరు ఆన్లైన్ ద్వారా నిర్వహించే మీ ప్రమాణం యాప్ లో నమోదు చేసుకొని ముఖ చిత్ర హాజరులు వేయాలని కలెక్టర్ తెలిపారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న వారు వివరాలు ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన గుండాల మంగమ్మ వారి బందువుల యొక్క పట్టాదారు పాసుపుస్తకాలు గత వేసవిలోని విపరీతమైన ఎండలకు తమ గుడెసెలకు ప్రమాదవశాత్తుగా అంటుకున్న మంటలలో కాలిపోయాయని ఇదే అదనుగా వేరే వ్యక్తులు తమ పేరు మీద ఉన్న భూమిని వారిపై పట్టా చేసుకున్నారని అట్టి వారి పేర్ల మీద ఉన్న తమ భూమిని రద్దు చేసి తమ పేర్ల మీద పట్టా పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరారు కేసముద్రం మండలం భూక్యారాం తండాకు చెందిన రమేష్ తమకు కేటాయించిన ఇంటి స్థలంలో కట్టుకున్న ఇంటికి ఇంటి నెంబర్ ను కేటాయించాలని కోరారు గూడూరు మండలం మాట్వాడ కు చెందిన తోలెం సౌజన్య ఒంటరి మహిళ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని చాలా రోజులు అవుతుందని తనకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పించాలని కోరారు జిల్లావ్యాప్తంగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలాల వారిగా 110 డివిజనల్ స్థాయి లో 9 జిల్లా కేంద్రంలో 146 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు అట్టి దరఖాస్తుల పరిష్కారం నిమిత్తం కొన్ని తక్షణమే పరిష్కరించి మరికొన్ని సంబంధిత విభాగాల వారికి సిఫారసు చేయడం జరిగిందని అన్నారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్ ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు అన్ని విభాగాల సంబంధిత అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి

•పాత జాబితాలో పేరు ఉన్నా కొత్తగా నిర్దేశిత విధానంలో దరఖాస్తు తప్పనిసరి

•ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

• జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

•అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు



**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 5(తరంగాలు ):**

మహబూబాబాద్ జిల్లా సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై జిల్లాస్థాయి అధికారులు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం వెలువరించిన నియమ నిబంధనలు దరఖాస్తు చేసే విధానం గడువు తదితర వివరాలను కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రజావాణి లో పాల్గొన్న అధికారులకు క్లుప్తంగా వివరించారు ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించేలా సహకరించాలని తెలిపారు 01-11-2023 నాటికి కనీసం 3 సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసి అర్హత కలిగిన అభ్యర్థులు ఖీశీతీఎ-18 దరఖాస్తును ాాజు=ాలకు (లేదా) నియమిత అధికారికి సమర్పించాలన్నారు దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అవసరమైన ఇతర పత్రాలను జత చేయాలని సూచించారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్సైట్ శిట్ట్రజూం://ఎవశీవశ్రీఖఅస్త్రుఅఖ.అఱఎ.అఱ/రిను సందర్శించవచ్చని తెలిపారు పట్టభద్రుల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు సైతం నిర్దేశిత విధానం ప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు పాత ఓటరు జాబితాలో పేరు ఉండటం ఒక్కటే ప్రస్తుత ప్రక్రియలో నమోదుకు సరిపోదని అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సర్పంచ్‌కు సమాచారం లేకుండా కార్యదర్శి డిప్యూటేషన్..

•కుసుంబాయి తండా పంచాయతీకి పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలి

రఘునాథపల్లి: అక్టోబర్ 5(తరంగాలు న్యూస్)

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి వారం రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో గ్రామపంచాయతీ పరిపాలనకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సర్పంచ్, తెలంగాణ గిరిజన సర్పంచుల ఫోరం--జనగామ జిల్లా అధ్యక్షులు కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ తెలిపారు.ఈ మేరకు సోమవారం జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్, పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా మండల అధికారులు



పంచాయతీ కార్యదర్శిని వెల్ది గ్రామానికి డిప్యూటేషన్‌పై పంపడంపై విచారణ జరపాలని కోరారు.అదేవిధంగా కుసుంబాయి తండా గ్రామపంచాయతీకి పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించి, గ్రామపంచాయతీ పరిపాలన సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై ఞూూ వెంకట్ రెడ్డి స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో కుసుంబాయి తండా పంచాయతీకి పర్మినెంట్ కార్యదర్శిని నియమిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ తెలిపారు...

## ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలి

- తమ ప్రాంత అభివృద్ధికి చొరవ చూపాలి
- యువ నాయకులతో తుంబూరి దయాకర్‌రెడ్డి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డిని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకులు మిర్యాల నరుణ్‌తేజ్,రెబ్బగొండ్ల గోపీ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి వారిని అభినందిస్తూ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలని, తమ ప్రాంత అభివృద్ధికి చొరవ చూపాలని సూచించారు. యువత ప్రజలతో మమేకమై సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు.వరంగల్ క్రాస్‌రోడ్డులో అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తున్నందుకు దయాకర్‌రెడ్డికి నరుణ్‌తేజ్, గోపీ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన గోపీ, నరుణ్ తేజ్, దేవయ్య చారి, రంగిశెట్టి ఉదయ్, మాతంగి చంటి, అవినాష్ మరికొంతమంది ఇటీవల సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరి పాల్గొన్నారు.

## మచ్చ గిరి ఆలయంలో వివిధ వస్తువుల సప్లై నిర్వహణ సీల్డ్ టెండర్లు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 5 తరంగాలు**
మలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం దేవస్థానంకు అవసరమైన వివిధ వస్తువుల సప్లై మరియు పనుల నిర్వహణ నిమిత్తం సీల్డ్ టెండర్స్ నిర్వహించడమైనదని ,వాల్ పోస్టర్స్,ఢ ఇన్విటేషన్ కార్డ్స్ ప్రింటింగ్ ఎలగందుల లెనిన్,వలిగొండ,తడకలు పందిళ్ళు ఢ ఆర్చ్ లు వేయుట సాయి కిరణ్ వలిగొండ,టికెట్ పుస్తకాల ముద్రణ వేయుట పద్మజా ప్రింటర్స్ నల్లగొండ, ఎలక్ట్రికల్ డెకరేషన్స్ మైక్ సెట్స్ ఏర్పాటు శివ జ్యోతి సౌండ్స్ హైదరాబాద్, రోజువారి కూరగాయలు సప్లై గొలుసుల శ్రీనివాస్ వలిగొండ,రోజువారి పాలు పెరుగు సప్లై ఆవుల సాయి మల్లు అర్రూర్, సున్నాలు రంగులు వేయుట దొడ్డి కిషన్ రావు చందుపట్ల, ఫ్లెక్సి,బ్యానర్స్ ఫిట్టింగ్ తో సహ బొమ్మగాని మహేష్ వలిగొండ,టెండర్ దారులు లో కొటేషన్ ఇవ్వడమైనదని కార్యనిర్వహణాధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, ధర్మకర్తలు కరుణాకర్‌రెడ్డి,,వెంకటేశం,జంగయ్య,రమేష్, అండాలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవనం ప్రారంభం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన భవనాన్ని ప్రారంభించారు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 5 తరంగాలు**
యాదగిరిగుట్ట పట్టణంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డి సి సి బి నూతన భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగం బలోపేతంతో రైతులు, వ్యవసాయదారులు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని,నూతన భవనం ద్వారా ఖాతాదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించడంతో పాటు, రైతులకు అవసరమైన రుణాలు,బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరం అవుతాయని,యాదగిరిగుట్ట పట్టణం ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకింగ్ మౌలిక వసతులను కూడా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అండగా నిలుస్తూ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి





**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 5,(తరంగాలు ):**
రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు
ఈ మేరకు రెడ్డి జాగృతి ప్రతినిధులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రెడ్డి సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు విద్య, ఉద్యోగ,సామాజిక,ఆర్థిక రంగాల్లో యువతకు మరియు ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రెడ్డి జాగృతి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ సంస్థ బలోపేతానికి, రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుట్టంగారి మాధవరెడ్డి, నీరుడు దయాకర్ రెడ్డి,ఎడ్ల ఉప్పల్ రెడ్డి,కర్రెడ్డి రఘునందన్ రెడ్డి, బుజంజాగా రెడ్డి తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన పోరెడ్డి సత్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు అదేవిదంగా నా మీద నమ్మకం తో ఈ పదవి ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదములు అని పోరెడ్డిసత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదుకు పిలుపునిచ్చిన ఎంపీ వద్దిరాజు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** పట్టభద్రుల ఓట్లు నమోదు చేసుకోవాలని ఎంపీ వద్ది రాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .ఎన్నికలకు ముందు ఓట్ల కోసం రేవంత్ రెడ్డి ఇవ్వని హామీ అంటూ ఏది కూడా మిగిలలేదని,మొక్కని దేవుడు లేడని, నోటికొచ్చిన వాగ్దానాలు చేసి ప్రజల్ని మోసపుచ్చారని నిశితంగా దుయ్యబట్టారు. శాసనమండలిలోని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి 2027 మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. ఇందుకోసం పట్టభద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఖమ్మం లోని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పట్టభద్రుల ఓట్ల నమోదుకు సంబంధించి అవగాహన సమావేశంలో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బెల్లం వేణు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు తమకిచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చే అభ్యర్థి ఘన విజయం సాధించేందుకు మనమందరం మరింత కృతనిశ్చయంతో ముందుకు సాగుదామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు,నిరుద్యోగ యువత, ఉపాధ్యాయులు, ఉద్యోగులతో పాటు పట్టభద్రులైన ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి ఓటర్లుగా పేరు నమోదు చేయించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఫారం -18ని పట్టభద్రుల చేత పూర్తి చేయించడం ద్వారా వారు ఓటు హక్కు పొందేవిధంగా శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో గతంలో ఓట్లేసిన వారు కూడా తిరిగి తప్పకుండా ఓట్లు నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని,వచ్చే నెల (నవంబర్)6వతేదీలోగా ఈ ప్రక్రియను పూర్తవుతుందన్నారు. పేర్లను నమోదు చేయించడమే కాక వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ అవగాహన సమావేశంలో కూసుమంచి,తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 5,(తరంగాలు): ?ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది పత్తి పంట దిగుబడి భారీగా పడిపోయి రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని, కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ, తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పత్తి మిల్లులలో సీసీఐ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించాలి. ?తేమ నిబంధనల సడలింపు: తేమతో నిమిత్తం లేకుండా రైతుల వద్ద ఉన్న పత్తి పంట మొత్తాన్ని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి. రైతులు తాము పండించిన పత్తిని ఎక్కడైనా తమకు దగ్గరగా ఉండే సీసీఐ కేంద్రాలలో స్వేచ్ఛగా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలి. కేంద్రాలకు పత్తి అమ్మకానికి వచ్చే సమయంలో రైతులకు మొబైల్ ఓటీపీ (ఓటిపి) సౌకర్యం కల్పించి, వచ్చిన కుటుంబ సభ్యుల ఫోటోలను రికార్డుల్లో భద్రపరిచి కొనుగోళ్లు జరపాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ పత్తికి రూ. 475/- చొప్పున బోనస్ అందించాలి. ? రైతులకు భారంగా మారిన ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4, ఎల్5 వంటి నిబంధనలను వెనక్కి తీసుకోవాలి; సమీపంలోని మిల్లుల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రవాణా ఖర్చుల భారాన్ని తగ్గించాలి. కాటన్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ కాకుండా, రోజువారీ ఫిజికల్ నిల్వల ఆధారంగా కొనుగోలు చేపట్టాలి; దీనివల్ల రోజు తరబడి వేచి ఉండే సమస్య, వాహనాల రవాణా ఛార్జీల నష్టం తప్పుతాయి. ?ఎకరానికి 12 క్వింటాళ్లు కొనాలి: కేంద్ర ప్రభుత్వం ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లే కొనాలనే తాజా నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, గతంలో మాదిరిగా ప్రతి ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలి. జిల్లాల వారీ మ్యాపింగ్ విధానం సహేతుకం కాదు, రాష్ట్రమంతటా ఒకే విధంగా మ్యాపింగ్, జియో ట్యాగింగ్ నిర్వహించి సమీప కేంద్రాల్లో అమ్ముకునేలా విధానం తేవాలి. ?ప్రభుత్వం పత్తి రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం కలగకుండా తక్షణమే ఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురం బిక్షపతి, మండల కార్యదర్శి నక్క యాకయ్య, మండల నాయకులు అన్నపు ప్రభాకర్ ,ఎండి శంషుద్దీన్, నాగయ్య, జల్లెల్ల శ్రీను, నల్ల తీగల శ్రీను,చిరంజీవి ,ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు .

## నిజాయితీ చాటిన ఆర్టీసీ కండక్టర్

•ప్రయాణికుడి 5 వేల నగదు, విలువైన పత్రాలు అప్పగింత



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 5, ( తరంగాలు)**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఆర్టీసీ డిపోలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాడు ఇల్లందు డిపోకు చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లు. అసలేం జరిగింది?పది రోజుల క్రితం ఇల్లందు కొత్తగూడెం షెడ్యూల్ సర్వీస్ ను డ్రైవర్ బానోతు ప్రవీణ్, కండక్టర్ వెంకటేశ్వర్లు ఇల్లందు నుండి కొత్తగూడెం వెళ్తున్న క్రమ ములో ఒక ప్రయాణికుడు తన వెంట తెచ్చుకున్న కవర్ ను బస్సులోనే మర్చిపోయి దిగిపోయాడు. డ్యూటీ ముగి సిన తర్వాత కండక్టర్ వెంక టేశ్వర్లు రొటీన్ గా బస్సులోని సీట్లను తనిఖీ చేస్తుండగా ఈ కవర్ కనిపించింది. ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే దాని ని తీసుకెళ్లి ఇల్లందు డీఎం వి. సుభాషిని కి అందజేశారు.డీఎం ఆ కవర్ ను తెరిచి చూ డగా అందులోని పత్రాల ఆధా రంగా బాధితుడి వివరాలను సేకరించారు. వెంటనే ఆ వివ రాలను స్థానిక వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా గ్రూపుల్లో పంపిం చడంతో ప్రయాణికుడి ఆచూకీ లభిం చింది.ఈరోజు ఇల్లందు డిపోలో సూపర్వైజర్ సునీత సమక్షం లో, సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వ ర్యంలో ఆ కవర్ ను యథావి ధిగా బాధిత ప్రయాణికుడికి అందజేయడం జరిగింది. తన పోగొట్టుకున్న డబ్బు, ముఖ్య మైన పత్రాలు తిరిగి రావడంతో ప్రయాణికుడు కండక్టర్ వెంక టేశ్వర్లుకు, సూపర్వైజర్ సునీ త కి కృతజ్ఞతలు తెలిపాడు.ప్రస్తుత రోజుల్లో డబ్బు కనిపిస్తే తీసుకునే పరిస్థితి ఉన్నా.తోటి ప్రయాణికుడి కష్టాన్ని అర్థం చేసుకుని నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్ వెంకటేశ్వర్లును డిపో సిబ్బంది, ప్రయాణికులు అభినందించా రు. ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు.

## గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి: సీపీఎం




**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 5,( తరంగాలు ):** ఇల్లందు మండల ప్రజావాణి అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన గుడిసె వాసులు,ఈ సందర్భంగా మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నది పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు గుడిసె వాసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని తక్షణం గుడిసెవాసు లకు త్రాగునీరు, ఇంటి నంబ ర్లు,కరెంటు,మౌళిక సదుపాయా లు,ఇందిరమ్మ ఇళ్ళు మంజూ రు చేయాలని డిమాండ్ చేసా రు. ఈ కార్యక్రమంలో గడ్డం వైకుంఠం, వెంకన్న, రాజు, పల్లి సుజాత, రేష్మ,పద్మ, హబీబు న్నిసా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐలకు బీసీ సంఘాల నాయకులు ఘన సన్మానం



**ఖమ్మం టౌన్ తరంగాలు న్యూస్ అక్టోబర్ 5**
ఖమ్మం టౌన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను పలువురు బీసీ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సీఐలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కోటా ఉపేందర్, ముదిరాజ్ ,రాఘవ, రామనాధం, యాదవ్ ,రాఘవ, పుల్లారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐలకు మరోసారి శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని నాయకులు ఆకాంక్షించారు.



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ గడ్డం భాస్కర్‌కు అవకాశం ఇవ్వాలి

•పద్మశాలి సమాజానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి..

•తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ఇన్‌చార్జి చింతకింది కృష్ణమూర్తి



**రఘునాథపల్లి: అక్టోబర్ 5,(తరంగాలు న్యూస్)**
రానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్‌కు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ విద్యా, సామాజిక రంగాల్లో విశేష అనుభవం కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఆయన సేవలను, అర్హతలను పరిగణనలోకి తీసుకుని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే పద్మశాలి సమాజానికి సముచిత గౌరవం, ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని అన్నారు.
రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం సాహిత్యం, విజ్ఞానం, కళలు, సహకార ఉద్యమం, సామాజిక సేవ తదితర రంగాల్లో ప్రత్యేక జ్ఞానం లేదా అనుభవం ఉన్న వ్యక్తులను గవర్నర్ కోటా ద్వారా శాసనమండలికి నామినేట్ చేసే అవకాశం ఉందని చింతకింది కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్హత, అనుభవం కలిగిన ప్రొఫెసర్ గడ్డం భాస్కర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పద్మశాలి సమాజం వివిధ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని, విద్య, చేనేత, వ్యాపారం, సామాజిక సేవ వంటి రంగాల్లో తమదైన ముద్ర వేస్తోందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పద్మశాలి సమాజానికి చెందిన విద్యావేత్తకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ద్వారా ఆ వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని తెలిపారు.
పద్మశాలి సమాజం ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రొఫెసర్ గడ్డం భాస్కర్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని చింతకింది కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పద్మశాలి సమాజం అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇది నేరుగా న్యూస్ పేపర్‌లో ప్రచురించడానికి సరిపోయే విధంగా ఎడిట్ చేశాను.

# సమస్యలు లేకుండా సర్వే కు సహకరించాలి





• ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 5, ( తరంగాలు):** ఇల్లందు మండ లం మామిడి గుండాల పంచా యతీలో దశాబ్దాలుగా నెలకొ న్న, భూ సమస్యను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం గెజిట్ ద్వా రా ఇచ్చిన భూముల సర్వే అవ కాశాన్ని ఎటువంటి వివాదాలు లేకుండా సద్వినియోగం చేసు కోవాలని.మామిడి గుండాలలో దీనికోసం నిర్వహించిన గ్రామస భలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఏళ్లుగా భూములు ఉ న్నప్పటికీ ఈ ప్రాంత వాసులకు పట్టాల సమస్య ఉండటంతో ఎరువులు కానీ రైతు సంక్షేమ పథకాలు కానీ అమలు కాకుం డా ఇబ్బందులు పడుతూ వస్తు న్నారన్నారు. జిల్లాలో 70 గ్రా మాలలో భూముల రీ సర్వే కోసం ప్రభుత్వం ఆదేశాలు ఇ చ్చినప్పటికీ అందులో మామిడి గుండాల లేకపోవడం జరిగింద న్నారు. మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు చేసి న విజ్ఞప్తితో సమస్య పరిష్కా రానికి మార్గం ఏర్పడిందన్నారు. సర్వే సమయంలో గట్టుల పం చాయతీ భూ సమస్యలు లే కుండా అసలు పోలీసులే లేకుం డా సామరస్యంగా సర్వే జరిగేలా అందరూ సహకరిం చాలన్నారు. ఎవరికి ఎంత భూమి ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు అనుసరించే భూ మి వర్తిస్తుందన్నారు. పేదలం దరికీ భూములు అందించిన తర్వాతనే దొరల భూముల అం శాన్ని పరిశీలించాలని అధికారు లకు ఎమ్మెల్యే సూచించారు.పట్టా భూములు కలిగిన దొరల తరఫున మాట్లాడిన రామ్మోహ న్ రావు మాట్లాడుతూ, మొత్తం 4200 ఎకరాలలో సీలింగ్ భూ ములు పోను మిగిలిన భూమి ని సర్వే చేసి తమకు కూడా న్యాయం చేయాలని ఎన్నో ద శాబ్దాలుగా తమ కుటుంబాలు భూములు ఉన్నప్పటికీ సాధా రణ జీవనం సాగిస్తూ వస్తున్నా మన్నారు. ఆర్డీవో మధు మాట్లా డుతూ,1955 తర్వాత ఎక్కడ ప్రభుత్వ సర్వేలు జరగలేదని, మామిడి గుండాలలో సర్వే పారదర్శకంగా ఒక పద్ధతి ప్రకారం జరుగుతుందన్నారు. ఎటువంటి వదంతులు నమ్మ వద్దని మీ భూములలో మీకు తెలియకుండా సర్వే జరగదని సర్వే జరిగే సమయంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సర్వే కి సంబంధించి నోటీసులు కూడా ఇస్తామని మీ దగ్గర ఎ టువంటి పత్రాలు ఉన్న చూపిం చడం మీ ధర్మమని వాటిని పరి శీలించడం మా కర్తవ్యం అని తెలిపారు. గ్రామసభ తర్వాత సర్వే కార్యక్రమం ప్రారంభమవు తుందని తెలిపారు. ధనియాలపాడు కు చెందిన ఉపసర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ, తమకు పట్టా కాగితాలు ఉన్న ప్పటికీ భూములు లేవని అం టున్నారని, సర్వేలో తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. భూములకు ఎటు వంటి పట్టాలు లేకపోవడంతో ఎరువులు సబ్సిడీలు రుణాలు పొందలేని పరిస్థితి నెలకొందని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తాసిల్దార్ ఖాసీం, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే కాకా వెంకటస్వామికి నిజమైన నివాళి





•కాకా ఆశయాల సాధనకు యువత రాజకీయాల్లోకి రావాలి..

•తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాజ్యాధికార పోరాటం

•తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు దామాల సత్యం

**ఖమ్మం టౌన్ , అక్టోబర్ 5,తరంగాలు**:కాకా వెంకటస్వామి ఆశయాలతోనే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంయువత రాజకీయాల్లోకి రావాలి.. మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలి
తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దామాల సత్యం తెలిపారు
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన కాకా వెంకటస్వామి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దామాల సత్యం పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం నగరంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి 73వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దామాల సత్యం మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామికి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. కేంద్రంలో అనేక కీలక మంత్రి పదవులు చేపట్టి, అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. పేదలకు గుడిసెలు నిర్మించి ఇచ్చిన కారణంగా ఆయనకు 'గుడిసెల వెంకటస్వామి' అనే పేరు కూడా ప్రజల్లో స్థిరపడిందన్నారు.కాకా వెంకటస్వామి వంటి మహనీయుల అడుగుజాడల్లో యువత నడవాలని, వారి ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దామాల సత్యం సూచించారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి పెద్దఎత్తున రావాల్సిన అవసరం ఉందని, రాజకీయాలను కేవలం కొంతమంది వర్గాలకే పరిమితం చేయకుండా బడుగు, బలహీన వర్గాల యువత కూడా నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని అన్నారు.బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పాదయాత్ర కొనసాగుతోందని దామాల సత్యం తెలిపారు. రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారం దక్కే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కాకా వెంకటస్వామి చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "యువత మేలుకోవాలి.. రాజకీయాల్లోకి రావాలి.. రాజ్యాన్ని ఏలే స్థాయికి ఎదగాలి" "యువత మేల్కొంటేనే బడుగులకు రాజ్యాధికారం"అని దామాల సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు తెల్లపుట్ట,జగపతి బాబు, టౌన్ అధ్యక్షుడు కొప్పుల రామారావు, కార్మిక విభాగం అధ్యక్షుడు మేడి పాండు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వరదయ్య, రిటైర్డ్ హౌజింగ్ ఇంజనీర్ చింత నారాయణ గౌడ్,టీ ఎస్ ఎస్ ఎ విద్యార్థినులు లక్ష్మి, రజని, అలాగే రమేష్, నరేష్, వెంకటేష్, అదురి అజయ్ ఆళ్ళ చందు,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# సేవ సంకల్ప్ అభియాన్‌లో బాగంగా అంగన్వాడీ టీచర్లకు సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 5,(తరంగాలు ):మండలం లోని** ఉప్పుగల్లు గ్రామం లో అంగన్వాడీ 1 -2 కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు గాదేపాక శ్వేత అధ్యక్షతన శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముక్య అతిథిగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ , అదేవిధంగా శక్తి కేంద్రం ప్రముఖ్ బైరు పవన్ గౌడ్, నగేష్ పాల్గొనడం జరిగింది.

# చిరునవ్వుల్లో వెలిగిన మొట్ల తండా

- స్ఫూర్తి చేయూతకు పిల్లల హర్షం



**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 5(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా మొట్ల తండా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సరైన చేయూత అందితే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా రాణించగలరని నిరూపించే విధంగా మొట్ల తండా ప్రాథమిక పాఠశాలలో ఆదివారం సందడి నెలకొంది మహబూబాబాద్ మండలంలోని మొట్ల తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన టీ షర్ట్స్ విద్యా సామాగ్రిని ఘనంగా పంపిణీ చేశారు. కంటేం నవీన్ శ్రీదేవి దంపతుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. కొత్త టీ షర్ట్స్ అందుకున్న చిన్నారుల మొహాల్లో ఆనందం వెల్లివిరియడం కనిపించింది గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు ఇప్పటికే పలు పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు ప్రభుత్వ బడి పిల్లలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలన్నదే తమ సంస్థ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి సహకారం అందించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారి సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ కంబాలపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ అసిస్టెంట్ సెక్రెటరీ లక్ష్మి,స్ఫూర్తి సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య సభ్యులు ఎన్. ఉపేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మూడు బిక్షా తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తండాల గడ్డపై కాషాయ జెండా

- గల్లీ గల్లీకి బీజేపీ పిలుపు



**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 05 (తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా నిలపడమే లక్ష్యంగా ఎస్టీ మోర్చా దూకుడు పెంచింది జిల్లాలోని ప్రతి తండా ప్రతి గ్రామం ప్రతి గల్లీలో కాషాయ జెండా రెపరెపలాడాలని పార్టీ సిద్ధాంతా లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లా లని ఆ సంస్థ నిర్ణయించింది మహబూబాబాద్ జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా నూతన జిల్లా టీమ్ నియామక పత్రాల అందజేత కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది జిల్లా అధ్యక్షులు గూగులోత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎస్టీ మోర్చాను జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు పార్టీ బలోపేతమే కాకుండా ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు కేంద్ర ప్రభుత్వ పథకాలు బీజేపీ సిద్ధాంతాలను తండాల్లోని చివరి వ్యక్తికి చేరేలా ప్రచారం చేయాలని కోరారు. నూతనంగా నియమితులైన జిల్లా టీమ్ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి కలిసికట్టుగా పని చేసి జిల్లాలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఒద్దిరాజు రామచంద్రరావు జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు నూతనంగా నియమితులైన జిల్లా టీమ్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ గా వీరేశం నియామకం



**సంగెం అక్టోబర్ 05 తరంగాలు**
భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) హనుమకొండ జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ గా దామెరుప్పల వీరేశం నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో విజయవంతంగా నిర్వహించి యువతను భాగస్వామ్యం చేయాలని ఆయనకు సూచించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, సంగెం మండల అధ్యక్షుడు చంద్రమౌళి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దామరుప్పల వీరేశం తెలిపారు. ఆయన నియామకం పట్ల బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జై భీమ్ నినాదంతో దద్దరిల్లిన కేసముద్రం

- మాదిగ ఐక్యతకు నవశకం



**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 05(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గడ్డపై మాదిగ చైతన్యానికి నాంది పలికే చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఏ మండలంలో లేని విధంగా మాదిగల ఆత్మగౌరవం హక్కుల కోసం "మాదిగ సంక్షేమ సంఘం" కేసముద్రంలో ఆవిర్భవించింది ఊరూరా తిరిగి జాతి బిడ్డలను ఒక్కతాటిపైకి తెచ్చి ఏర్పాటు చేసిన ఈ సంఘం నాయకులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సంఘం ఏర్పాటు అంటే కేవలం కమిటీ వేయడం కాదు సమాజ సమస్యలకు వేదికను నిర్మించడమని వక్తలు కొనియాడారు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ మాదిగ సంక్షేమ సంఘం ఏర్పాటు అనేది కేసముద్రం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యతే మన బలం" అని అన్నారు "మాదిగ బిడ్డల చదువు ఉపాధి ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది నా చివరి శ్వాస వరకు మీకు అండగా నిలుస్తాను" అని భరోసా ఇచ్చారు పీసీసీ సభ్యులు దస్రు నాయక్ మాట్లాడుతూ కేసముద్రంలో రూ. 2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం మాదిగలకు శాశ్వత వేదికగా నిలుస్తుందన్నారు ఈ భవన నిర్మాణానికి కృషి చేసిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే మురళీనాయక్ ఎంపీ బలరాం నాయక్ గంట సంజీవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు సంఘం అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య మాట్లాడుతూ తమను గుర్తించి గౌరవించిన కాంగ్రెస్ పార్టీకి సమ్మయ్యగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మంద సాయిబాబా బుర్రగుండ్ల యాదగిరి పందుల సారయ్య పోలేపాక నాగరాజు జల్లే మాకారం మేడి శ్రీనివాస్ వల్లాందాస్ మేరకు ఉపేందర్ దండు యాకయ్య కాంగ్రెస్ నాయకులు వల్లందాసు రవి,దామరకొండ ప్రవీణ్ సర్పంచులు వీరాస్వామి శ్రీనివాస్ నాయక్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక



**రఘునాథపల్లి: అక్టోబర్ 5(తరంగాలు న్యూస్)**
ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ప్రజావాణిలో మొత్తం 20 వినతులు అందినట్లు ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు 8, ఇందిరమ్మ ఇళ్లకు 5, విద్యుత్ శాఖకు 2, పంచాయతీ శాఖకు 5 వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రజావాణి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ కోరారు...

# కల్యాణలక్ష్మి.. షాదీ ముబారక్‌తో పేదింట వెలుగులు

- 132 మంది లబ్ధిదారులకు రూ.1.32 కోట్ల సాయం
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, అక్టోబర్ 05,(తరంగాలు ప్రతినిధి):** పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 132 మంది లబ్ధిదారులకు రూ. 1,32,13,992 విలువైన చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 46,05,336, పెద్దవంగర మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు రూ. 64,07,424, రాయపర్తి మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ. 22,02,552 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- కాంగ్రెస్,ఇండియా కూటమి నేతల డిమాండ్



**తొర్రూరు టౌన్,అక్టోబర్ 05,తరంగాలు :** 'ఓటు చోరీ' ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా తొర్రూరులో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇండియా కూటమి పిలుపుతో సీపీఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ,బీఎస్పీ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఓటరుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎవరూ హరించలేరన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనికి బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లు తొలగించారంటూ వారు ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అడుగుతున్న వివరాలు దేశంలోని సంచార జాతులు, వలస జీవుల పరిస్థితులకు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. ఒకే చోట స్థిర నివాసం లేని వారు సంబంధిత ఫారాలను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఎంతో కీలకమైందని, జీవించి ఉన్న ఓటరు తన ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి రాకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండిస్తూ, చెల్లని నమోదులను తొలగించేందుకు ఈ ప్రక్రియ అవసరమని పేర్కొంటోంది. విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీనిరసన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్‌కుమార్, వైస్ చైర్మన్ రజని సోమశేఖర్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరు రవీంద్రాచారి, ముద్దసాని సురేష్, తమ్మెర విశ్వేశ్వరరావు,కొత్తపల్లి రవి,ఎండీ ఖలీల్, ఆనేపురం వెంకన్నగౌడ్,మేకల కుమార్, దొంగరి శంకర్, జూలూరు జగన్, జక్క మహబూబ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, ధర్మారపు కిరణ్, ఓమా బిక్షపతి, అశోక్, సాయన్న, మహేందర్‌తో పాటు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఇండియా కూటమి, బీఎస్పీ, మైనార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనం నడపవద్దు

- ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యం

**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 05(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్లో వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షలు నిర్వహించారు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేశారు రోడ్డు



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్ఐ అరుణ్ కుమార్ హెచ్చరించారు ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ చందు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 06 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## రాయపర్తిలో ఘనంగా ‘తస్లీమ్’ హోటల్ ప్రారంభం



**రాయపర్తి, అక్టోబర్ 5 (తరంగాలు):** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని పెరుకవేడు గ్రామానికి వెళ్లే రహదారి పక్కన షకీల్--సమినా సుల్తానా దంపతులు ఏర్పాటు చేసిన ‘తస్లీమ్’ హోటల్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ సహేంద్ర--బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు కార్యక్రమానికి హాజరైన నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్, వర్ధన్నపేట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ ఎండీ ఉస్మాన్, గ్రామ కార్యదర్శి గుగులోత్ యాకుబ్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలి

- కలెక్టర్ సత్య శారద దేవికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ వినతి




**వరంగల్, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.
రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చిలువెరు శ్రీనివాస్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కమలుద్దీన్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పాదయాత్ర

- సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్ట్ చేయాలి
- అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్

***హనుమకొండ, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):*** సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్ట్ చేయాలని అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు “ఓటు చోరీ”కి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనను అరెస్ట్ చేసి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించాల్సిన అవసరం ఉందని నినదిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బతుకమ్మ స్థల అభివృద్ధికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన





**వరంగల్, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 64వ డివిజన్‌లో రంగలీలా మైదానంలోని బతుకమ్మ స్థలాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, స్థానిక ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పరిసరాల అభివృద్ధి, పారిశుద్ధ్య చర్యలపై అధికారులతో చర్చించారు. బతుకమ్మ వేడుకలను మహిళలు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకునేలా స్థలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్, 45వ డివిజన్ అధ్యక్షుడు కద్ర హరీష్, 44వ డివిజన్ అధ్యక్షుడు సదానందం, 46వ డివిజన్ అధ్యక్షుడు వాస్కుల శ్రీను, కాజీపేట దర్గా పీఏసీఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాసరెడ్డి, 64వ డివిజన్ మాజీ అధ్యక్షుడు కుర్ల మోహన్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, మహిళా అధ్యక్షురాలు రజినీ, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు లింగమూర్తి, వాస్కుల శంకర్, సీనియర్ నాయకులు బిల్లా రవి, వాస్కుల శివ, నాగరాజు, అర్జున్, పరమేష్, వాస్కుల నాగరాజు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికుల భద్రతకు ‘అభయ’ కవచం

- మహిళలు,ప్రయాణికుల భద్రతకు మరో ముందడుగు!
- ఆటో,క్యాబ్,ట్యాక్సీలపై స్టిక్కర్లు తప్పనిసరి..
- ‘అభయ--మై ట్యాక్సీ సేఫ్” యాప్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత




**వరంగల్, అక్టోబర్ 5 (తరంగాలు ప్రతినిధి):** మహిళలు, ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో రూపొందించిన “అభయ--మై ట్యాక్సీ సేఫ్” యాప్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ప్రారంభించారు. ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల్లో ప్రయాణించే వారికి భద్రతపై నమ్మకాన్ని కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలను వినియోగించుకునేలా యాప్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. “ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం.. అదే సమయంలో ప్రతి పౌరుడి బాధ్యత కూడా” అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రయాణికులు “అభయ--మై ట్యాక్సీ సేఫ్” స్టిక్కర్లు ఉన్న ట్యాక్సీ వాహనాల్లోనే ప్రయాణించేలా నమ్మకాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ వాహనంపై “అభయ--మై ట్యాక్సీ సేఫ్” స్టిక్కర్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆటో, క్యాబ్ యజమానులు తమ వాహన వివరాలను యాప్‌లో నమోదు చేసుకుని, సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి స్టిక్కర్లను పొందాలని తెలిపారు. వాహనంపై స్టిక్కర్ కనిపించడం ద్వారా ప్రయాణికుల్లో భద్రతపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. మహిళలు, ఇతర ప్రయాణికులు కూడా “అభయ--మై ట్యాక్సీ సేఫ్” యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్యాక్సీ డ్రైవర్లకు యాప్ వినియోగ విధానం, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. వాహనాలపై ఏర్పాటు చేసే స్టిక్కర్ల ద్వారా ప్రయాణికులకు యాప్‌పై అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సదుపాయాలను వినియోగించుకునేలా ప్రోత్సహించనున్నారు. అలాగే పోలీసు కళాబృందం నాటక ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించింది.
ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సుజాత, వెంకన్న, ట్రాఫిక్ సిబ్బంది, ట్యాక్సీ డ్రైవర్లు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ జెడ్పీ సూపరింటెండెంట్‌కు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి





**వరంగల్, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌కు చెందిన రిటైర్డ్ జెడ్పీ సూపరింటెండెంట్ సౌరం వెంకన్న (సామ్యూల్) మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రజా సేవలో సుదీర్ఘకాలం పనిచేసిన సౌరం వెంకన్న సేవలను ఎమ్మెల్యే నాగరాజు స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు అయూబ్,డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి. పేదింటి ఆడబిడ్డలకు అండ

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తో పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

22 మంది లబ్ధిదారులకు

- రూ.22.02 లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, అక్టోబరు 05 (తరంగాలు ప్రతినిధి):** కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.22,02,552 విలువైన చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల తహసీల్దార్ ఎం. శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పిత్తాశయంలో రాళ్లు ఎందుకు ఏర్పడుతాయి రావొద్దంటే ఏం చేయాలి

పిత్తాశయంలో రాళ్లు ఏర్పడడం చాలా మందిలో ఎలాంటి లక్షణాలు లేకుండానే జరుగుతుంది. కొందరిలో అవి పిత్త వాహికలను అడ్డుకున్నప్పుడు మాత్రమే సమస్య బయటపడుతుంది. ముఖ్యంగా అధిక కొవ్వు ఉన్న ఆహారం తీసుకున్న తర్వాత పొత్తికడుపు పైభాగంలో అకస్మాత్తుగా నొప్పి, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే వయసు, లింగం, వంశపారంపర్యం, కొన్ని అనారోగ్య పరిస్థితులు వంటి అంశాలను మనం మార్చలేం. కానీ జీవనశైలిలో కొన్ని ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం ద్వారా పిత్తాశయంలో రాళ్లు ఏర్పడే అవకాశాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. అందుకే రాళ్లు జీవితాంతం రాకుండా ఉంటాయని హామీ ఇచ్చే ప్రయత్నం కంటే, మార్చుకోగలిగిన ప్రమాద కారకాలపై దృష్టి పెట్టడం మంచిది.

### ఆహార నియమాలు ముఖ్యం

అధిక బరువు, ఊబకాయం పిత్తాశయంలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం ముఖ్యమే అయినప్పటికీ, బరువు తగ్గే విషయంలో తొందరపడకూడదు. ఒక్కసారిగా ఎక్కువ బరువు తగ్గడం, కఠినమైన ఆహార నియమాలు పాటించడం, ఎక్కువసేపు ఉపవాసం ఉండడం వల్ల కూడా రాళ్లు ఏర్పడే అవకాశం పెరుగుతుంది. కాబట్టి తక్కువ సమయంలో ఎక్కువ బరువు తగ్గాలనే ప్రయత్నం చేయకుండా, సమతుల ఆహారం, క్రమమైన శారీరక శ్రమతో నెమ్మదిగా బరువు తగ్గడం మంచిది. కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. అదే సమయంలో డీప్‌ఫ్రై చేసిన పదార్థాలు, ప్రాసెస్ చేసిన మాంసాహారం, అధికంగా వెన్న, క్రీమ్ వంటి సంతృప్త కొవ్వులు ఉన్న ఆహారాన్ని పరిమితం చేయాలి.

### వ్యాయామం చేయాలి

పిత్తాశయం ఆరోగ్యానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ఉపయోగపడుతుంది. వేగంగా నడవడం, సైక్లింగ్, ఈత, బలవర్ధక వ్యాయామాలు వంటి వాటిని మనకు అనుకూలంగా క్రమం తప్పకుండా చేయవచ్చు. ప్రతిరోజూ తీవ్రమైన వ్యాయామం చేయాల్సిన అవసరం లేదు.. స్థిరంగా శారీరకంగా చురుకుగా ఉండడం ముఖ్యం. అలాగే రోజంతా తగినంత నీరు తాగడం శరీర ఆరోగ్యానికి, జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల పిత్తాశయంలో రాళ్లు పూర్తిగా నివారించవచ్చని చెప్పడానికి ఆధారాలు లేవు. మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు ఉన్నవారు రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటు, బరువును వైద్యుల సూచనల ప్రకారం నియంత్రణలో ఉంచుకోవాలి.

### లక్షణాలు ఎలా ఉంటాయి

పిత్తాశయంలో రాళ్లు ఉన్నప్పటికీ అందరికీ లక్షణాలు కనిపించవు. అయితే తరచూ పొత్తికడుపు పైభాగంలో, ముఖ్యంగా కుడివైపు నొప్పి రావడం, కొవ్వు పదార్థాలు తిన్న తర్వాత నొప్పి పెరగడం, వికారం లేదా వాంతులు వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, జ్వరం, నిరంతర వాంతులు లేదా కళ్లు, చర్మం పసుపురంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. ఆరోగ్యకరమైన బరువు, పీచు అధికంగా ఉండే సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, జీవక్రియ సంబంధిత సమస్యలను నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా పిత్తాశయంలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

# ఎన్నికల వ్యవస్థపై నమ్మకం నిలబెట్టాలి





- ఓటు అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది
- సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ, అక్టోబర్ 05 (తరంగాలు ప్రతినిధి):** ఎన్నికల వ్యవస్థపై నమ్మకం నిలబెట్టాలని,
ఓటు అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సోమవారం భారీ పాదయాత్ర నిర్వహించారు. హన్మకొండ అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ఈ పాదయాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.
పాదయాత్రకు ముందు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదాలతో పాదయాత్ర ప్రారంభమైంది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల వ్యవస్థలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఓటు హక్కు అత్యంత పవిత్రం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటు ప్రజల హక్కుకు ప్రతీక అని అన్నారు. ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.
సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. ఆయనపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.

### సీఈసీ దిష్టిబొమ్మ దగ్ధం

అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన రహదారుల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. నాయకులు, కార్యకర్తలు 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఓటు హక్కును పరిరక్షించాలి' అంటూ నినాదాలు చేశారు. అనంతరం సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి రవళి రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, చైర్మన్లు, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కొరిటాల వెంకటేశ్వరరావుకు కమ్మ సంఘాల నేతల నివాళి



- కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య కమిటీ కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్

**ఖానాపురం, అక్టోబర్ 5 (తరంగాలు ప్రతినిధి):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు కొరిటాల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో అకాల మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య ప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య కమిటీ కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, కమిటీ ఈసీ సభ్యులు వడ్డే చిరంజీవి తదితరులు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు మందడపు కోటేశ్వరరావు, జిల్లా సెక్రటరీ వెంకటకృష్ణ, కొల్లి అనిల్, నర్సంపేట కమ్మ సంఘం ఉపాధ్యక్షులు బండారుపల్లి చెంచారావు, చెరుకూరి ప్రసాద్, కోశాధికారి పాలడుగు వెంకటేశ్వరరావు, ఖానాపురం కాకతీయ కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు దేవినేని వెంకటప్రసాద్, కొమ్మినేని మోహన్‌రావు, మండవ శివప్రసాదరావు, దేవినేని వేణుకృష్ణ పాల్గొన్నారు.అలాగే ప్రస్తుత కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు వల్లభనేని కిరణ్, ప్రధాన కార్యదర్శి పరిటాల రామారావు, సహాయ కార్యదర్శి గోగినేని శ్రీను, కోశాధికారి వేములపల్లి రామ్మోహన్‌రావుతో పాటు పలువురు కమ్మ కుల బాంధవులు పాల్గొని వెంకటేశ్వరరావుకు నివాళులర్పించారు.



# ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో ఇదేం దుస్థితి







- టాయిలెట్లు, బాత్రూమ్‌లు అధ్వానం.. బెడ్లు లేక నేలపైనే విద్యార్థులు
- రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి
- నిధులు వసతి గృహాలకే.. అద్దె భవనాలకు స్వస్తి పలికి సొంత భవనాలు నిర్మించాలి
- సమస్యలు పరిష్కరించకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తాం: టీఎస్ఎస్ఏ



**హైదరాబాద్, తరంగాలు న్యూస్ అక్టోబర్ 4**
తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా అందడం లేదని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) ఆరోపించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వసతి గృహాల్లో టాయిలెట్లు, బాత్రూమ్‌లు పరిశుభ్రతకు దూరంగా ఉండటం, మరుగుదొడ్లు అధ్వానంగా మారడం, కొన్ని హాస్టళ్లలో విద్యార్థులకు బెడ్లు లేక నేలపైనే పడుకునే పరిస్థితి ఉండటం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుకు సంబంధించిన వసతి గృహాల్లో ఇటువంటి పరిస్థితులు కొనసాగడం ఆందోళనకరమని టీఎస్ఎస్ఏ తెలిపింది. విద్యార్థుల కోసం కేటాయించే నిధుల్లో ప్రతి రూపాయి వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించేలా ప్రభుత్వం పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేసింది.

### కలెక్టర్లు వెంటనే తనిఖీలు చేయాలి

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఎండీ, కార్యదర్శి, కమిషనర్లు ప్రత్యేకంగా స్పందించి వసతి గృహాల్లోని టాయిలెట్లు, బాత్రూమ్‌లు, తాగునీరు, బెడ్లు, పరుపులు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని టీఎస్ఎస్ఏ కోరింది.



విద్యార్థులు నేలపై పడుకునే పరిస్థితి లేకుండా ప్రతివిద్యార్థికి బెడ్, పరుపు తదితర అవసరమైన సామగ్రిని వెంటనే అందించాలని డిమాండ్ చేసింది. వసతి గృహాల్లో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది.

### బడ్జెట్ కేటాయింపులు.. ఖర్చుపై పర్యవేక్షణ ఏది?

ఎస్సీ సంక్షేమ వసతి గృహాలకు కేటాయించే బడ్జెట్‌ను వంద శాతం విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికే వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్ఏ డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు మళ్లకుండా పర్యవేక్షణ ఉండాలని పేర్కొంది.వసతి గృహాల్లో సమస్యలు నెలకొన్న ప్రతిసారీ తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సంఘం కోరింది.





### అద్దెలకే కోట్ల రూపాయలా? సొంత భవనాలు ఎప్పుడు?

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు అద్దె భవనాల కోసం పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించాల్సిన పరిస్థితి కొనసాగుతోందని టీఎస్ఎస్ఏ పేర్కొంది. అద్దెల రూపంలో వెచ్చించే నిధులకు బదులుగా దశలవారీగా ప్రతి జిల్లాలో సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసింది.

విద్యార్థులకు విశాలమైన గదులు, ఆధునిక టాయిలెట్లు, బాత్రూమ్‌లు, తాగునీరు, బెడ్లు, విద్యుత్, భోజనశాల, చదువుకునే గదులు వంటి అన్ని మౌలిక సదుపాయాలతో శాశ్వత భవనాలు నిర్మించాలని కోరింది.

### అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరం

వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కాకుండా నిరంతర తనిఖీలు, నాణ్యతా పరిశీలనలు, విద్యార్థుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని టీఎస్ఎస్ఏ సూచించింది. విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు బాధ్యత వహించాలని పేర్కొంది.

### సెక్రటేరియట్ ముట్టడికి సిద్ధం

వసతి గృహాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఈ అంశంపై సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల మహేశ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం తెలిపారు.

అట్టడుగు వర్గాల విద్యార్థులు చదువుతున్న సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని వారు కోరారు. "విద్యార్థులు నేలపై పడుకునే పరిస్థితి కాకుండా.. గౌరవంగా చదువుకునే వాతావరణం కల్పించాలి. పారిశుద్ధ్యం, భద్రత, మౌలిక వసతులు ప్రభుత్వ బాధ్యత" అని వారు పేర్కొన్నారు.

ఇకనైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ఎస్ఏ డిమాండ్ చేసింది.







# మాదిగల భవిష్యత్తుకు 'సంక్షేమ వేదిక'!

- మాదిగల కష్టసుఖాల్లో కాంగ్రెస్ అండగా ఉంటుంది!
- అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యతే బలమన్న సమ్మయ్యగౌడ్
- కేసముద్రం లో మాదిగ సంక్షేమ సంఘం ఏర్పాటు - కమిటీ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం!
- రూ.2 కోట్లతో కేసముద్రం లో అంబేద్కర్ భవన నిర్మాణం.
- వేం నరేందర్ రెడ్డి,ఉమా మురళి నాయక్, బలరాం నాయక్, గంట సంజీవరెడ్డి కు కృతజ్ఞతలు
- నిమ్నజాతుల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ - పీసీసీ సభ్యులు దస్రు నాయక్
- సంఘం మనోభావాలను గుర్తించి,గౌరవించిన మండల కాంగ్రెస్ పార్టీకి, సమ్మిగౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు -అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య



కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 05,తరంగాలు :ఒక సంఘం ఏర్పాటు చేయడం అంటే కేవలం కొంతమంది కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయడం కాదు.. ఒక సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ఒక వేదికను నిర్మించడం.తమ కష్టాలను తామే చర్చించుకునే అవకాశం కల్పించడం.తమ హక్కులు, ఆకాంక్షలు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఒకే మాటపై నిలబడేలా ఐక్యతను పెంచడం.ఇదే ఆలోచన తో కేసముద్రం మండలం లోని మాదిగ కులస్థులు మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, తెలంగాణ రాష్ట్రం లోనే ఏ మండలం లో ఇప్పటివరకు లేని ఒక నూతన ఆలోచనా విధానాన్ని, గత కొన్ని నెలలుగా ఊరురా,వాడ, వాడనా తిరిగి తమ జాతి బిడ్డలను ఒక్కతాటి మీదకు తీసుకువచ్చి కేసముద్రం మండల కేంద్రంలో "మాదిగ సంక్షేమ సంఘం "ఏర్పాటు చేయడం జరిగింది.జాతి హితం కోసం ఏర్పాటు చేసిన మాదిగ సంక్షేమ సంఘం కోసం పనిచేస్తున్న సంఘం నాయకులకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఘనంగా సన్మానం చేశారు.మాదిగల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళు న్న నాయకుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం ద్వారా సమ్మయ్యగౌడ్ తనకున్న సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారని సంఘం నాయకులు పేర్కొన్నారు. సన్మానం అనేది ఒక కార్యక్రమంగా ముగిసిపోయేది కాదని.. సేవ చేస్తున్న వారిని గుర్తించి మరింత ఉత్సాహంతో ముందుకు నడిపించే ప్రోత్సాహమని వారు అన్నారు.

**కేవలం సంఘం కాదు.. భవిష్యత్ తరాలకు ఒక వేదిక– పీసీసీ సభ్యులు దస్రు నాయక్**

పీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దస్రు నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మాదిగ సంక్షేమ సంఘం స్థాపనను,కార్యావర్గాన్ని, సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చెయ్యాలనే మంచి ఆలోచన చేసినటువంటి అధ్యక్షులు సమ్మిగౌడ్ ని అభినందిస్తూ...సంఘం కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలిచేలా కేసముద్రం మండల ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ,స్థానిక శాసనసభ్యులు డా.మురళీనాయక్, యంపీ బలరాం నాయక్ చొరవతో, వేం నరేందర్ రెడ్డి బలమైన సంకల్పం తో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ మీకు ఒక మనిహారం అని, మాదిగల సమావేశాలు,సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ కమిటీ హాల్ ఉపయోగపడనుందని అన్నారు.ఒక భవనం నిర్మించడం కంటే.. ఒక సమాజానికి భవిష్యత్తును నిర్మించేందుకు వేదికను కల్పించడం గొప్ప విషయమని దస్రు నాయక్ పేర్కొన్నారు. ఈ అంబేద్కర్ భవన్ రాబోయే తరాలకు కూడా ఉపయోగపడేలా, మాదిగల సామాజిక పురోగతికి కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు..

**అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యతే బలం–కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్**

ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపించిన రాజ్యాంగ మార్గం ప్రతి ఒక్కరికీ సమానత్వం, ఆత్మగౌరవం, హక్కులు, అవకాశాల కోసం పోరాడే స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.మాదిగ సమాజం విద్య, ఉద్యోగం, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం వైపు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే యువత చదువులో ముందుండాలని,ఆర్థికంగా బలపడే దిశగా అడుగులు వేస్తూ వ్యాపారరంగం వైపు అడుగులు వేయాలని ఆ దిశగా వెళ్లే బిడ్డలకు పెద్దలు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారి గా గొప్ప ఆలోచనా విధానం తో, భవిష్యత్ తరాలకు బాటలు వేసే దిశగా అన్ని మండలాల మాదిగ బిడ్డలకు ఆలోచన కలిగించేలా "కేసముద్రం మాదిగ సంక్షేమ సంఘం"ఏర్పాటు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అడుగులు బలపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేసారు.గత కొన్ని నెలలుగా గ్రామ, గ్రామాన తిరిగి తమ కులాన్ని చైతన్యం చేసి సంఘాన్ని ఏర్పాటు చేసిన అధ్యక్షులు ఉప్పలయ్య ను ,సంఘం కమిటీని సహకరించిన ప్రతీ మెంబెర్ ని అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండలం లో మాదిగ బిడ్డల భవిష్యత్ ని, వారి ఆత్మ గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణమే మాదిగ జాతి పట్ల,వారి భవిష్యత్ పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధి,ప్రేమ అర్థం అవుతుంది అన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి కి మాదిగ సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో మాదిగల కోసం నిర్మితమవుతున్న ఈ వేదిక భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ ఆశాబాహం వ్యక్తం చేసారు.మాదిగ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులను సన్మానించడం తనకు ఎంతో గౌరవంగా ఉందని,వీరిని గౌరవించడం అంటే అంబేద్కర్ ఆశయాలను గౌరవించినట్టేనని,సంఘం చేపట్టే మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం తన చివరి శ్వాస వరకు ఉంటుందని సమ్మయ్యగౌడ్ తెలిపారు.

**"మమ్మల్ని గుర్తించి గౌరవించిన సమ్మయ్యగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు – అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య "**

మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య మాట్లాడుతూ.. తమ సంఘాన్ని ఏర్పాటు చేసి మాదిగల సంక్షేమం కోసం పనిచేస్తున్న నాయకులను గుర్తించి సన్మానించిన సమ్మయ్యగౌడ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మా సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించడం మాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు.. మాదిగల కోసం ఇంకా ఎక్కువ పనిచేయాలనే బాధ్యతను పెంచింది అని ఉప్పలయ్య అన్నారు.మాదిగల మధ్యకు వచ్చి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, తమతో ఒక కుటుంబ సభ్యుడిలా మమేకమవుతున్న సమ్మయ్యగౌడ్ తీరు తమకు ఎంతో ధైర్యాన్నిస్తోందన్నారు. మాదిగల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ఆయన సహకారం ఉంటుందనే నమ్మకం తమకు ఉందన్నారు.మాదిగ సంక్షేమ సంఘం ఇకపై కేవలం ఒక సంస్థగా కాకుండా మాదిగల సమస్యలకు స్పందించే వేదికగా, యువతకు మార్గనిర్దేశం చేసే కేంద్రంగా, సామాజిక చైతన్యానికి చిరునామాగా ముందుకు సాగుతుందని, మావాళ్ళను సమాజం లో నిలబెడెలా ఆర్థిక, సామజిక చైతన్యం తీకురావడమే మా ప్రధాన ఎజెండా గా పనిచేస్తామని తెలిపారు.



# ‘ఉద్యోగం ఇప్పిస్తాం’ అంటే నమ్మొద్దు!

- ఎన్.హెచ్.ఎం కొలువులకు నోటిఫికేషన్ జారీ
- మెరిట్.. రోస్టర్.. పారదర్శక నియామకాలు!
- సూపర్ స్పెషాలిటీ ఉద్యోగాలపై కీలక స్పష్టత
- డీఎంఈ పరిధిలోనే నియామకాలు.. జిల్లా వైద్యశాఖ నుంచి ఎలాంటి నోటిఫికేషన్ లేదు
- అధికారిక నోటిఫికేషన్‌నే నమ్మాలి..
- దళారులకు డబ్బులు చెల్లించొద్దు: డీఎంహెచ్ఓ డా. రాజా రెడ్డి



వరంగల్, అక్టోబర్ 5 (తరంగాలు ప్రతినిధి):ఉద్యోగం ఇప్పిస్తాం’ అంటే నమ్మొద్దని, అధికారిక నోటిఫికేషన్‌నే నమ్మాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్హెచ్ఎం) పరిధిలో వివిధ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితో నోటిఫికేషన్ జారీ చేసినట్లు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి తెలిపారు.కమిషనర్, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి సర్క్యులర్ మేరకు ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఈ నెల 9వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

నియామక ప్రక్రియను మెరిట్, రోస్టర్, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, విధానాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని డా. రాజా రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగాల విషయంలో ఎలాంటి వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అభ్యర్థులకు సూచించారు.

### దళారులను నమ్మొద్దు

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడం, తప్పుడు నియామక ఉత్తర్వులు చూపించడం వంటి ఘటనలు తమ దృష్టికి వస్తే సంబంధిత ఆధారాలతో అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సూపర్ స్పెషాలిటీ నియామకాలు డిఎంఈ పరిధిలోనే..

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి ఎటువంటి నియామక నోటిఫికేషన్ జారీ కాలేదని డా. రాజా రెడ్డి స్పష్టం చేశారు. తమ కార్యాలయం ద్వారా ఎవరికీ నియామక ఉత్తర్వులు కూడా జారీ చేయలేదని తెలిపారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన నియామకాలు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డి ఎం ఈ) పరిధిలో ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ విషయానికి సంబంధించి తమ కార్యాలయంలో ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. అభ్యర్థులు ఉద్యోగ నియామకాల విషయంలో అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని, అనధికార వ్యక్తులు, దళారుల మాటలు నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి కోరారు.

# వైభవ్‌ను స్టార్‌గా తీర్చిదిద్దుతున్న టీమిండియా

టీమిండియాలోకి వచ్చిన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని పెద్ద ఆటగాడిగా తీర్చిదిద్దేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెడుతోంది. సీనియర్ ఆటగాళ్ల మధ్య ఉండటం, వాళ్లను గమనించడం, ప్రశ్నలు అడగడం ద్వారా 15 ఏళ్ల వైభవ్ ఎంతో నేర్చుకోగలడని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. వెస్టిండీస్‌తో మంగళవారం ప్రారంభమయ్యే ఐదు టీ20ల సిరీస్‌కు ముందు అతను ఈ వ్యాఖ్యలు చేశారు. వైభవ్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా.. రాకపోయినా అతడి ఎదుగుదల ఆగదని మోర్కెల్ అన్నారు. మ్యాచ్ ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్‌లో సీనియర్ ఆటగాళ్లతో గడపడం, వాళ్లు ప్రాక్టీస్‌కు ఎలా సిద్ధమవుతున్నారు? ఇన్నింగ్స్‌ను ఎలా ప్లాన్ చేస్తున్నారు? పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు? అన్నది గమనించడం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. “ప్రాక్టీస్‌లో ఈ ఆటగాడు ఏం చేస్తున్నాడో చూడు. అతడు తొలి 15 బంతులను ఎలా ఎదుర్కొంటున్నాడు? పిచ్ నుంచి సహకారం లభిస్తే ఎలా ప్లాన్ చేస్తున్నాడు? అని యువ ఆటగాళ్లను ఆలోచించేలా చేస్తాను” అని మోర్కెల్ తెలిపాడు. ప్రతి ప్రాక్టీస్ సెషన్ తర్వాత వైభవ్ ఏం నేర్చుకున్నాడో అడుగుతానని చెప్పాడు. “నేను ఫాస్ట్ బౌలర్‌ను. బ్యాటింగ్ గురించి ఎక్కువగా చెప్పలేను. కానీ బస్సులో అతడిని ‘ఈ రోజు ఏం నేర్చుకున్నావు? ఆ ఆటగాడి బ్యాటింగ్‌లో ఏం గమనిం చావు?’ అని అడుగుతాను. ఇలా అడగడం వల్ల అతడు ఆలోచిస్తాడు. తర్వాత నెట్స్‌లోకి వచ్చినప్పుడు ఆ విషయాలను గమనించి తన ఆటకు తగ్గట్టుగా మార్చుకుంటాడు” అని వివరించాడు. ఇక భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్ తొలి మ్యాచ్ లక్నోలోని ఏకానా స్టేడియంలో జరగనుంది. ఆసియా క్రీడల నుంచి తిరిగొచ్చిన ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రయాణ అలసటను పరిశీలించిన తర్వాత తుది జట్టును ఎంపిక చేస్తామని మోర్కెల్ తెలిపాడు. గాయంతో కొంతకాలం దూరమైన మయాంక్ యాదవ్ తిరిగి జట్టులోకి రావడం కూడా భారత్‌కు కీలకమేనన్నారు. అతడి వేగం ప్రత్యేక ఆయు ధమని చెప్పాడు. నెట్ బౌలర్‌గా మొదలై ఇప్పుడు భారత్ తరఫున ఆడే స్థాయికి చేరుకున్న ప్రిన్స్ యాదవ్ కష్టపడిన తీరును మోర్కెల్ ప్రశంసించాడు.

# పాఠశాలల సందర్శనను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి





### ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో వరంగల్ జిల్లాను ముందంజలో నిలపాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 5, (తరంగాలు): ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ లో వరంగల్ జిల్లాను ముందంజలో నిలిపేందుకు ప్రతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. పాఠశాలల సందర్శన ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు పరిశీలించి, ప్రతి విద్యార్థిలో కనీస సామర్థ్యాలు (మినిమం కాంపిటీన్సీస్ ) అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తెలుగు, గణితం అంశాల్లో పునాది నైపుణ్యాలు బలపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు కంప్యూటర్ ఆధారిత, ఏఐ ఆధారిత విద్యా విధానాలను వినియోగించుకుని తెలుగు, గణితంలో తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలతో పాటు పాఠశాలల పనితీరు, మౌలిక వసతులు, హాజరు, బోధనా విధానం తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు తన పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్ మాట్లాడుతూ పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో వరంగల్ జిల్లాను మెరుగైన స్థాయిలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్‌ల వారీగా ప్రధానోపాధ్యాయులు నిర్వహించిన పాఠశాలల సందర్శనల వివరాలను సమీక్షించారు. పాఠశాలల పనితీరులో లోటుపాట్లను గుర్తించి వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డిబిసిడివో పుష్పలత,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది..

- తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రజావాణిలో పెట్రోల్ పోసుకున్న ఘటనపై పిటిషనర్ వాగ్మూలం



**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 5, (తరంగాలు)**:సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో పిటిషన్ సమర్పించిన దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన గట్ల సురేందర్, తండ్రి మంకయ్య, సోమవారం ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న ఘటన చోటుచేసుకుంది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిటిషనర్‌తో మాట్లాడి వివరాలను తెలుసుకుని, ఆయన నుంచి స్వయంగా వాగ్మూలాన్ని నమోదు చేయించారు.గట్ల సురేందర్ తన సమస్యకు సంబంధించి 06.07.2026న ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ 22.08.2026న జిల్లా కలెక్టరేట్‌లో విచారణ (హియరింగ్) నిర్వహించారు. ఈ విచారణకు పిటిషనర్ తమ్ముడు గట్ల రాజు హాజరయ్యారు.విచారణ సందర్భంగా సంబంధిత అంశంపై నర్సంపేట సివిల్ జడ్జి కోర్టులో కేసు నంబర్ 199/224 పెండింగ్‌లో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని 30.09.2026న ఎండార్స్‌మెంట్ ద్వారా పిటిషనర్‌కు తెలియజేశారు.అయినప్పటికీ, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గట్ల సురేందర్ ఆవేదనకు గురై పెట్రోల్ పోసుకున్నాడు. అనంతరం తన చర్య పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పొరపాటును ఇకపై పునరావృతం చేయనని, తనను దయతో క్షమించాలని కోరుతూ స్వయంగా వాగ్మూలం రాసి జిల్లా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, “సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. సమస్యకు సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడే వరకు సంయమనం పాటించాలి” అని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్రయించాలని, ఆవేశంలో ఎలాంటి ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 05, (తరంగాలు):ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 248 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో రెవెన్యూ శాఖకు 90, జీడబ్ల్యూఎంసీకి 61, హౌసింగ్ శాఖకు 13, డీఆర్డీవో 24, రాగా ఇతర శాఖలకు సంబంధించిన 48 దరఖాస్తులు వచ్చాయి. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేసి, సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డిఆర్డిఓ శాఖల పరిధిలో అధికంగా దరఖాస్తు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పై వచ్చే పిటిషనర్లు సంయమనం పాటించాలని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, దేనికైనా సమయం వచ్చే వరకు వేచి ఉండాలని ఆవేశాలతో అర్థాలకు కారణాలు కావద్దని పిటిషన్లకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డియార్వో విజయలక్ష్మి , జడ్పీ సీఈవో వసంత, డీఎంహెచ్‌వో డా. రాజి రెడ్డి,కలెక్టరేట్ సూపరిడెంట్ విశ్వప్రసాద్, హౌసింగ్ డి ఇ విష్ణు వర్ధన్ రెడ్డి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.